ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శుక్రవారం 17 జనవరి 2025

గెజిట్‌లో దోబీ పదాన్ని తొలగించాలి



చేవెళ్ల, జనవరి 16(ఆంధ్రజ్యోతి) : గెజిట్‌లో దోభీ పదాన్ని తొలగించి చాకలి, రజక అనే పేరును చేర్చాలని చేవెళ్ల రజక సంఘం నాయకులు గురువారం బీసీ కమిషన్ చైర్మన్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు శ్రీనివాస్, జంగయ్య, అనంతయ్య, శ్రీనివాస్, శ్రీశైలం, పాండు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

» ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, జనవరి16(ఆంధ్రజ్యోతి): దేశాభివృద్ధికి ప్రధాని మోడీ ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్‌లో గురువారం రోజున చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి అమృత్ 2.0 కేంద్ర నిధులు రూ. 32.47 కోట్లతో నీటి సరఫరా అభివృద్ధి పథకం (వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ల నిర్మాణాలు) పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే అమృత్ 2.0 పథకంలో భాగంగా ప్రధాని మోడీ నిధులను మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న శంకర్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో శంకర్‌పల్లి మున్సిపల్‌కు అధిక నిధులు తీసుకువస్తానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్వేతా పాండురంగారెడ్డి, రాములు, లక్ష్మమ్మరాంరెడ్డి, అశోక్. చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షైపాల్. సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అశోక్‌కుమార్, గోపాల్, భయానంద్, రాములు, పార్థి బాలక్రిష్ణ, రఘునందన్‌రెడ్డి, శంబారెడ్డి ఉన్నారు.





గండిగూడలో భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్

భూ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

డిప్యూటీ కలెక్టర్ ప్రతిమాసింగ్

శంషాబాద్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : రైతు భరోసా పథకం అమలు కోసం చేపట్టిన భూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. గురువారం గురువారం తహసీల్దార్ రవీందర్ దత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గండిగూడలో జరుగుతున్న భూ సర్వేను ఆర్డీవో వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. శంషాబాద్ మండలంలో భూముల లెక్కలు పక్కాగా ఉండాలని అధికారులకు సూచించారు. ఐదు రోజుల్లో పూర్తి డేటా సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.


శంషాబాద్‌లో రేషన్‌కార్డుల సర్వే పరిశీలన

శంషాబాద్ : శంషాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఇంద్రారెడ్డినగర్ బస్తీలో గురువారం జరిగిన రేషన్ కార్డుల సర్వేను అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. ఆర్డీవో వెంకట్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావులు సర్వే తీరును వివరించారు. కార్యక్రమంలో శంషాబాద్ తహసీల్దారు నాయక్‌తో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరికి దక్కేనో?

బీజేపీ జిల్లా అధ్యక్ష పదవిపై ఉత్కంఠ

- రేసులో పలువురు సీనియర్లు
- ఎవరికి వారు ముమ్మర ప్రయత్నాలు
- స్థానిక సంస్థల ఎన్నికలే టార్గెట్
- పార్టీ బలోపేతంపై అధిష్ఠానం దృష్టి
- రాష్ట్ర కమిటీలోకి బొక్క నర్సింహారెడ్డి?



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ఈ ఎలక్షన్స్‌లో సత్తా చాటేందుకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టింది. ఇప్పటికే మండల, డివిజన్, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులను నియమించింది. ఇప్పుడు జిల్లా అధ్యక్షుడి కోసం వేట మొదలు పెట్టింది. ఇందుకోసం సమర్థుడైన నాయకుడి కోసం అన్వేషిస్తోంది. ఈ పదవి కోసం చాలా మంది నాయకులు పోటీ పడుతున్నారు. ఎలాగైనా అధ్యక్ష పదవి దక్కించుకోవాలని ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఈ పీఠం ఎవరికో దక్కుతుందోననే ఉత్కంఠ నెలకొంది.

రంగారెడ్డి అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ జిల్లా అధ్యక్షుడెవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ సారి అధ్యక్ష పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరికి వారు తమ పద్ధతుల్లో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ సిద్ధాంతాల ప్రకారం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి, సీనియర్లకు ప్రాధాన్యతనిస్తుంది. ఇప్పటికే మండల, డివిజన్, మున్సిపల్, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులను నియమించుకున్న కాషాయం పార్టీ... ఇప్పుడు జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం సిద్ధమవుతుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత చాలా మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరారు. ఎంపీ ఎన్నికల్లో కొత్తగా వచ్చిన నాయకులు, పాత నాయకులు అంతా కలిసి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని

మిగతా 8వ పేజీలో...

తీవ్ర పోటీ..

జిల్లా అధ్యక్ష పీఠంపై సీనియర్లు కన్నేశారు. తొమ్మిది మంది నేతలు అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకున్నారు. తీవ్ర పోటీ ఏర్పడటంతో ఎవరికి వారు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జాతీయ కిసాన్ మోర్చా సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేటకు చెందిన బస్వ పాపయ్యగౌడ్ జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఉన్నాడు. అలాగే మహేశ్వరం వైస్ ఎంపీపీ, జిల్లా పార్టీ జనరల్ సెక్రటరీ మిద్దె సుదర్శన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, బాలాపూర్‌కు చెందిన కొలన్ శంకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు బాష, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ సుమతి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. రాష్ట్ర బీజేపీ కమిటీ సభ్యుడు, ఇబ్రహీంపట్నంకు చెందిన బోసుపల్లి ప్రతాప్, మొయినాబాద్ మండలం శ్రీరాంనగర్‌కు చెందిన ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు, శంషాబాద్‌కు చెందిన రాజ్‌భూపాల్ పదవిని ఆశిస్తున్నారు. వీరిలో ప్రధానంగా పార్టీ సీనియర్ నాయకుడు బస్వ పాపయ్యగౌడ్ ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం.

స్థానిక ఎన్నికలే లక్ష్యంగా..

స్థానిక సంస్థలే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతుంది. లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటిన కాషాయ పార్టీ త్వరలో జరగబోయే స్థానిక సంస్థలను లక్ష్యంగా పెట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడుకు మూకుతాడు వేసినట్టే లోకల్‌బాడీ ఎన్నికల్లోనూ అదే ప్రభావం చూపాలని భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వల్లే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి సాధ్యమైందని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని ప్రణాళికలు రచిస్తున్నారు. స్థానిక సంస్థల్లో కమలం వికసించే విధంగా అడుగులు వేస్తుంది. ఈ నేపథ్యంలో సమర్థుడైన జిల్లా అధ్యక్షుడి కోసం అన్వేషిస్తుంది.

అభివృద్ధిలో మొగిలిగిద్దను ఆదర్శంగా మార్చుదాం

కలెక్టర్ నారాయణరెడ్డి



మొగిలిగిద్దలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

షాద్‌నగర్‌రూరల్, జనవరి16(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో మొగిలిగిద్ద గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదామని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 31న సీఎం రేవంత్‌రెడ్డి గ్రామానికి రానున్నారని, ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించడానికి ఇక్కడి వచ్చినట్లు వివరించారు. పాఠశాల నూతన భవనం కోసం రెండు రోజుల్లో అధికారుల బృందం గ్రామానికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. కొత్త భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం స్టేట్ కన్సల్టెంట్లను పిలిచి ప్రణాళిలు సిద్ధం చేస్తామని తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయుడు పోస్టును వెంటనే భర్తీ చేయాలని అక్కడే ఉన్న డీఈఓను ఆదేశించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి మొగిలిగిద్ద గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. మొగిలిగిద్ద కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి తాను చదువుకున్న మొగిలిగిద్ద పాఠశాలకు ఎన్ని నిధులైనా ఇస్తానని మాట ఇచ్చారని తెలిపారు. పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏడాది పొడవునా సెలబ్రేషన్స్ జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, హెచ్ఎం జనార్దన్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, శ్యాంసుందర్, ర్యాకల మల్లేష్ పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు

మొగిలిగిద్ద మండల ఏర్పాటుకు స్థానికుల ఎదురుచూపు
31న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

7

ప్రకృతి వనరులను కాపాడుకోవాలి

సీసీఆర్టీ మాజీ డైరెక్టర్ గిరీశ్ జోషి

- అన్మాస్‌పల్లి ది ఎర్త్ సెంటర్‌లో జాతీయ సదస్సు
- 16 రాష్ట్రాల నుంచి 60 మంది డీఆర్పీల హాజరు
- భూమి-సంస్కృతిపై అవగాహన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న గిరీశ్ జోషి

కడ్తాల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): సమస్త జీవకోటికి జీవనాధారమైన భూమి పరిరక్షణ ద్వారా లభ్యమయ్యే సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను పాఠ్య ప్రణాళికలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సీసీఆర్టీ మాజీ డైరెక్టర్ గిరీశ్ జోషి అన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని ది ఎర్త్ సెంటర్‌లో గురువారం కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, సీసీఆర్టీ సంయుక్త ఆధ్వర్యంలో 'భూమి-సంస్కృతి'అనే అంశంపై జాతీయ విద్యా సదస్సు నిర్వహించారు. సీజీఆర్ అధ్యక్షురాలు లీలాలక్ష్మారెడ్డి అధ్యక్షతన మూడు రోజుల పాటు నిర్వహించే సదస్సుకు దేశంలో 16 రాష్ట్రాల నుంచి 60 మంది డీఆర్పీలు హాజరయ్యారు. కార్యక్రమానికి గిరీశ్ జోషి, విశ్రాంత ప్రొఫెసర్ ఎస్.ఉపేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్పీలకు భూమి, సంస్కృతిపై అవగాహన కల్పించారు. గిరీశ్ జోషి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భూమి, సంస్కృతి పరిరక్షణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. భూమి పరిరక్షణ ద్వారా జీవకోటికి కావాల్సిన ఆహారం, గాలి, నీరు దొరుకుతాయన్న విషయాన్ని వివరించాల్సిన అవసరముందన్నారు. ప్రొఫెసర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ భూమాతను కాపాడుకోకపోతే మానవాళి మనుగడకు ప్రమాదమన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. సదస్సులో పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి మొక్కల పెంపకం ఆవశ్యకత గురించి, డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి భూమి, అడవుల పరిరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శిక్షణ, వనరుల కేంద్రం సభ్యులు, డీఆర్పీలు గన్నారం ప్రభాకర్, పంజా రాజమల్లు, వెంకటేశ్వర్ రావు, నాగరాజు, సీజీఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్టీఏ అధికారులు

ప్రైవేట్ ట్రావెల్స్‌పై ఆర్టీఏ కొరడా

నిబంధనలు ఉల్లంఘించిన 12 బస్సులపై కేసు నమోదు

శంషాబాద్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేట్ ట్రావెల్స్‌పై ఆర్టీఏ అధికారులు కొరడా ఝుళిపించారు. ఆర్టీఏ డిప్యూటీ కమిషనర్ సదానందం ఆదేశాలకు మేరకు గురువారం మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి టోల్‌గేటు వద్ద ఎంవీఐలు కిరణ్‌కుమార్, వాసు, సాయికృష్ణవేణి తనిఖీలు నిర్వహించారు. మోటర్ వాహన చట్టానికి తూట్లు పొడుస్తూ చెన్నై, తిరువనంతపురం, పాండిచ్చేరి, మంగళూర్, మైసూర్, కన్యాకుమారి, బెంగుళూర్ రాష్ట్రాల నుంచి హైదరాబాద్ వస్తున్న 12 ట్రావెల్స్ బస్సులపై అధికారులు కేసులు నమోదు చేశారు. వివిధ కంపెనీలకు చెందిన ఈ బస్సులు కొంత కాలంగా తెలంగాణ రాష్ట్ర ట్యాక్స్ చెల్లించకపోవడం, ప్రయాణికులకు బదులు లగేజీని తరలించడం, పర్మిట్లు లేకపోవడం, ఇద్దరు ఉండాల్సిన చోట ఒక్క డ్రైవరే ఉండటం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడంతో బస్సులపై కేసులు నమోదు చేశామని ఆర్టీఏ అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైకి వచ్చే ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేయడమే కాకుండా బస్సులను సీజ్ చేస్తామని వారు హెచ్చరించారు.

ఘనంగా గంధోత్సవం



గంధం ఊరేగింపులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా

జేపీ దర్గాలో వైభవంగా ప్రారంభమైన ఉర్సు

- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజ్మతుల్లా
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ఆకట్టుకున్న గిరిజనుల నృత్యాలు



జేపీ దర్గాలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, వక్ఫ్‌బోర్డు చైర్మన్

కొత్తూర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గా ఉర్సు వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు గురువారం రాత్రి గంధోత్సవాన్ని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో కనుల పండువగా కొనసాగింది. ముఖ్య అతిథిగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్ రెడ్డిల తో కలిసి వారు గంధాన్ని శిరస్సుపై పెట్టుకుని మేళ తాళాలతో ఊరేగింపుగా

మిగతా 7వ పేజీలో...

భూసేకరణ ఆపాలి

» సీపీఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య



గాజులబుర్జుతండా రైతులతో మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు,జనవరి 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఫోర్త్‌సిటీ రోడ్డు కోసం చేపట్టిన భూసేకరణ పనులను వెంటనే నిలిపివేయాలని, అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పెద్దలు ఈ ప్రాంతంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య ఆరోపించారు. గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు డి.రాంచందర్, సామెల్, మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో మండలంలోని రాచులూరు, గాజుల బురుజ తండాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోర్త్‌సిటీ రోడ్డు కోసం పోలీసు బలగాలతో భూసేకరణ సర్వే చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రైతులకు పరిహారం విషయం తేల్చకుండా భూసేకరణ ఎలా చేస్తారణ ప్రశ్నించారు. ఎకరాకు రూ.3కోట్ల పరిహారం ఇవ్వాలని, లేదా భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కవిత, చంద్రమోహన్, జగన్, శ్రీనివాస్, కుమార్, ఆర్.యందు, గౌర శ్రీశైలం, నరసింహ, నర్సింహ్మాగౌడ్, కాళిదాస్, ఏ.శేఖర్, బుగ్గరాములు, సిద్దు పాల్గొన్నారు.

అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

చేవెళ్ల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కి సంవత్సరం గడిచినా రైతు భరోసా, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, జిల్లా యువజన నాయకుడు పట్నం అవినాష్‌రెడ్డి, డీసీసీ చైర్మన్ కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి దేశమోళ్ల అంజనేయులులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు తప్ప ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో నేచుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

షాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కొండగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే రైతు ధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారని తెలిపారు. గురువారం షాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డితో కలిసి రైతు ధర్నా స్థలాన్ని పరిశీలించారు. పార్టీ మండలాధ్యక్షుడు నర్సింగ్‌రావు, నాయకులు వెంకటయ్య రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాం రెడ్డి, రమేష్, రాంచంద్రారెడ్డి, ఆరీఫ్, మక్రమ్‌ఖాన్ పాల్గొన్నారు.

'అభివృద్ధి పేరుతో మోసం చేస్తే ఊరుకోం'



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు జాన్‌వెస్లీ

కందుకూరు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే అన్నిరకాల రోడ్లు అందుబాటులో ఉన్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫోర్త్‌సిటీ పేరుతో భూములు లాక్కోవడానికి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఒక్క రోడ్డు వేయడానికి వెయ్యి నాలుగు ఎకరాలను 4725మంది రైతుల నుంచి సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా అధికారులు కార్యాలయాలకు వచ్చే రైతులకు ఎకరాకు రూ.25 లక్షల నుంచి రూ.90 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య, రైతు సంఘం కార్యదర్శి మధుసుదన్‌రెడ్డి, నాయకులు రాంచందర్, సామెల్, కవిత, బాల్‌రాజ్, చందు, కుమార్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి లడ్డూ రూ.1.5 లక్షలు



వేలంలో లడ్డూ దక్కించుకున్న భక్తుడు రమేష్ నాయక్

మేడ్చల్ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): రాజబొల్లారం ఘన్‌పూర్ క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి లడ్డును ఓ భక్తుడు రూ.1.5 లక్షలకు దక్కించుకున్నాడు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఘన్‌పూర్ క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి సమర్పించిన లడ్డూకు గురువారం వేలంపాట నిర్వహించారు. రాజబొల్లారం తండాకు చెందిన గన్యానాయక్ వేలంపాడి సొంతం చేసుకున్నాడు.


మహేశ్వరం వైపు ప్రపంచం చూపు

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, జనవరి 16(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో నూతనంగా ఏర్పాటు కాబోతున్న మహానగరం వైపు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఎదురుచూస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం తుక్కుగూడలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం సింగాపూర్, దావోస్ పర్యటనకు వెళ్లారన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి కనిపించలేదని ఎద్దేవా చేశారు. త్వరలో 330 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టు ట్రిపుల్ ఆర్ వరకు రైతులు నష్టపోకుండా పరిహారంతోపాటు ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి మహేశ్వరం, కందుకూరు మండలాలను తీసుకుపోయేందుకు ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

SANKRANTI BLOCKBUSTER
నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER HUNTING
నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER PONGALUU
నేడే చూడండి



[illegible] 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
SVC CINEMAS యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్
Dolby atmos 4k laser projection with Luxary Seats
మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరజ్ సినిమాస్ - బాలానగర్
మిరజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల



PRASADS Necklace Road. | AMB Capital Mall, Gachibowli. | Nallagandla.
PVR Central Mall - Punjagutta | Inorbit Mall - Cyberabad | Nexus Mall - Kukatpally | Icon Hitech - Madhapur | Next Galaria L & T Mall | Icon - Irrum Manzil | Moosaram Bagh | Pristone Prime - Gachibowli | Prism Mall | Atrium Mall - Gachibowli | Venu Mall - Nizamabad | S2 - Warangal.
INOX GVK One - Banjara Hills | MP Mall - Kachiguda | GSM Mall - Miyapur | Sattva Necklace - Kavadiguda | Ashoka One Mall - Kukatpally Y Junction.
cinépolis Mantra Mall - Attapur | Sudha - Shah Ali Banda | DSL Mall - Uppal | Lulu Mall - Kukatpally | TNR North City - Suchitra Square | CCPL - Malkagiri.
MOVIETIME Gachibowli. | MOVIE MAX AMR - ECIL Secunderabad. | INDRA Kachiguda.
TIVOLI Secunderabad. | MIRAJ Balanagar Shalini Shavani - Dilsukhnagar

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి



రాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్

కీసర, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లిలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.40 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. జంట నగరాలకు ఆనుకొని విలీన గ్రామాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరిన్ని ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాదయాత్రగా శ్రీశైలానికి మహిళలు



పాదయాత్రగా వెళ్తున్న మహిళలు

తాండూరు, జనవరి 16(ఆంధ్రజ్యోతి): తాండూరు నుంచి శ్రీశైలానికి పాదయాత్రగా మహిళా భక్తులు బయలుదేరారు. గురువారం తాండూరు పట్టణం భద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. శ్రీ ఉమా మహేశ్వరీ సేవా సమితి ఆధ్వర్యంలో కౌన్సిలర్ నీరజాబాల్‌రెడ్డి నేతృత్వంలో సాగిన పాదయాత్రలో పెద్ద ఎత్తున మహిళలు తరలివెళ్లారు కాషాయ చీరలు, పురుషులు తెల్లటి వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాదయ్రాతకు తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అంత్యక్రియల్లో ఎర్రోళ్ల రాఘవేందర్, ముదిరాజ్ సంఘం నాయకులు

కడ్తాల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధుడి మృతదేహానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు నిర్వహించారు. కడ్తాల మండల కేంద్రంలోని ప్రజా చౌక్‌వద్ద యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రజా మరుగు దొడ్ల వద్ద అదనపు గదిలో కొన్నేళ్లుగా వృద్ధుడు పల్గాడం రాములు నివాసముంటున్నాడు. అనారోగ్యంతో బుదవారం మృతి చెందగా గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కేశని యాదయ్య, శేఖర్, అంజయ్య, జంగయ్య, శ్రీరాములు, చెన్నయ్య, శ్రీకాంత్, వివేకానంద యూత్ అధ్యక్షుడు మాదవులు, కుమార్ గౌడ్, సత్యనారాయణ, బాలయ్య, రాజు, శివకుమార్, మహేశ్, బాలకృష్ణ ఉన్నారు.

అలరించిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు



ట్రాక్టర్ రివర్స్ పోటీల విజేతలకు బహుమతి అందిస్తున్న బీస కరుణాకర్ రెడ్డి

కేశంపేట, జనవరి 16(ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో గురువారం ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉడ్తావత్ లచ్చిరాం ప్రథమ బహుమతి సాధించారు. ఆయనకు బీస కరుణాకర్ రెడ్డి రూ. 5 వేలు నగదు బహుమతి అందించారు. ద్వితీయ బహుమతి సాధించిన ఉడ్తావత్ రవికి చిట్టిరెడ్డి రామ్‌రెడ్డి రూ.3,000, తృతీయ బహుమతి సాధించిన కేతావత్ వెంకటేష్‌కు చిట్టి రెడ్డి వెంకట్‌రెడ్డి రూ.1,500 అందించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భీమయ్య, చిట్టిరెడ్డి నరసింహారెడ్డి, లాలమోని రాఘవేందర్, బీస బుచ్చి రెడ్డి, నిరంజన్, ఖాజా, పోగుల నర్సింహులు, శేఖర్, మహాలింగం, కృష్ణ, శివయ్య, నరేష్, కుమార్ పాల్గొన్నారు.

20న గ్రంథాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఆహ్వానిస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ గ్రేడ్-1 గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం ఈనెల 20న నిర్వహించనున్నట్లు కమిటీ నూతన అధ్యక్షుడు కొప్పుల మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రంథాలయం ఎదుట ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి హాజరవుతారని వెల్లడించారు. ఈ మేరకు అతిథులను కలిసి ఆహ్వానించామని, కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా గోదా అమ్మవారి నోము



ఘట్‌కేసర్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎదులాబాద్‌లోని గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో గోదాదేవి నోమును ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత ఉత్సవాల్లో భాగంగా కల్యాణం మరుసటి రోజు అమ్మవారికి నోము చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఉదయం అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ఆవరణలోని కల్యాణమండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఆలంకరించి అభిషేకం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి నోమును వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ రాజగోపాలచార్యులు, పవనాచార్యులు, అచ్యుతాచార్యులు, శ్రీవాత్సవాచార్యులు, శ్రీపతిచార్యులు, భక్తులు జవ్వాజి లింగంముదిరాజ్, బింగి రాజేందర్‌గౌడ్, ఆనంద్, మేరే సింహం, అల్లం శంకర్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రెడ్డి, గుండ్ల ఆంజనేయులు, మల్లికార్జున్, సురేందర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



చిగురిస్తున్న ఆశలు

- మొగిలిగిద్ద మండల ఏర్పాటుపై స్థానికుల ఎదురుచూపులు
- 31న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- ప్రొఫెసర్ హరగోపాల్ ఆధ్వర్యంలో సీఎంను కలిసిన గ్రామస్తులు

షాద్‌నగర్‌రూరల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద మండల కేంద్రం ఏర్పాటుపై గ్రామస్తుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. 150 ఏళ్ల కింద నవాబులు పోలీస్‌స్టేషన్, పోస్టాఫీసు, పాఠశాలను ఏర్పాటు చేశారు. చరిత్రాత్మకమైన మొగిలిగిద్దను మండల కేంద్రం చేయాలని గ్రామస్తులు ఏళ్లుగా కోరుతున్నారు. మండలం చేయాలని 100 రోజులు నిరాహార దీక్షలు సైతం చేశారు. మొగిలిగిద్దకు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. నాడు నిజాం నవాబులపై తిరుగుబాటు చేసిన తుర్రేబాజ్‌కాన్ కింగ్ కోటీలో నవాబులపై బాంబులు వేసి బెంగుళూరు వెళ్లే క్రమంలో మార్గ మధ్యలో మొగిలిగిద్దలో ఆశ్రయం పొందారు. ఇది తెలుసుకున్న నిజాం రాజు మొగిలిగిద్దకు సైన్యాన్ని పంపించి ఆయనను పట్టుకెళ్లి కింగ్ కోటీలో చంపినట్లు చెప్పుకుంటారు. మొగిలిగిద్దలో తుర్రేబాజ్ ఖాన్ ఆశ్రయం పొందడం నిజాం రాజుకు ఆందోళన కలిగించింది. తమకు వ్యతిరేకంగా అక్కడ కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. సమాచారం కోసం పోస్టాఫీసు నెలకొల్పారు.

మండలాల ఏర్పాటుతో...



1983లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల వద్దకు ప్రభుత్వం అనే నినాదంతో కొత్తగా ఏర్పాటు చేసిన కొందుర్గు మండలానికి మొగిలిగిద్ద పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. దీనిని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. అనంతరం పోలీస్ స్టేషన్ భవనాన్ని గ్రంథాలయంగా మార్చి దానికి తుర్రేబాజ్‌ఖాన్ పేరు పెట్టుకున్నారు. భవనం మాత్రం నేటికీ చెక్కు చెదర లేదు. పోస్టాఫీసులో పౌర సేవలు కొనసాగుతున్నాయి.

గతంలో విస్మరించిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పాటు చేసింది. కానీ, మొగిలిగిద్దను మండలం చేయడం విస్మరించారు. ఇక్కడి పాలకులు గాని ప్రభుత్వం గాని పట్టించుకోలేదు. దీంతో మండలం చేయాలని గ్రామస్తులు వంద రోజులు రిలే నిరాహార దీక్షలు చేశారు. ఎవరూ స్పందించకపోవడంతో ప్రొఫెసర్ హరగోపాల్ గ్రామస్తులకు నచ్చజెప్పి దీక్షలు విరమింపచేశారు.

పాఠశాల.. 150 వసంతాల వేడుక

మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకుంది. పూర్వ విద్యార్థులు వేడుకలు జరుపుకునెందుకు సిద్ధమవుతున్నారు. అందుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సారి ఘనంగా నిర్వహించుకోవాలని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

చర్చకు మండల ఏర్పాటు

ప్రొఫెసర్ హర గోపాల్ నేతృత్వంలో గ్రామస్తులు గత శనివారం రాత్రి సీఎం రేవంత్‌రెడ్డిని కలుసుకున్నారు. ఆయన గ్రామానికి వస్తానని మాటిచ్చారు. అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అందుకు కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. ఆయనతో జరిగిన చర్చలో మండల ఏర్పాటు అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిపారు. మండల ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపితే దశాబ్దాల తమ కోరిక నెరవేరుతుందని ఆశగా ఎదురు చూస్తున్నారు.

అప్పట్లోనే 140 గ్రామాల పరిధి..



అప్పట్లో మొగిలిగిద్ద పోలీస్‌స్టేషన్ కింద 140 గ్రామాలు ఉండేవి. అది అప్పట్లో రికార్డు. ప్రజలు ఉద్యమాల వైపు వెళ్లకుండా చదువు వైపు వెళ్లాలని పాఠశాలను ఏర్పాటు చేశారు. నాడు ఆ పాఠశాలలో చదివిన వారు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు, అన్నారం గ్రామానికి చెందిన ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ స్వర్గీయ సత్యనారాయణరెడ్డి మొగిలిగిద్ద పాఠశాల విద్యార్థులే.. పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ స్వగ్రామం మొగిలిగిద్దనే. ఆయన చదువుకున్నది ఇక్కడే. దేశ, విదేశాల్లో ఎందరో ఉన్నతంగా స్థిరపడిన వారూ ఉన్నారు.

సీఎం రాకకు ఎదురుచూస్తున్నాం



సీఎం రేవంత్‌రెడ్డి రాక కోసం ఎదురు చూస్తున్నాం. తమ గ్రామాన్ని మండలం చేయాలని కోరుతున్నాం. చేసిన దీక్షలకు ఫలితం దక్కుతుందని భావిస్తున్నాం.

- సిరాజొద్దీన్, పూర్వ విద్యార్థి- మొగిలిగిద్ద

మండలముగా ప్రకటించాలి



సీఎం రేవంత్‌రెడ్డి మొగిలిగిద్దకు వస్తుండడం చాలా సంతోషంగా ఉంది. తమ చిరకాల కోరిక మండలం చేయడం. దానిని ప్రకటించాలని కోరుతున్నాం.

- మర్మల జంగయ్య, మొగిలిగిద్ద

ఘనంగా గంధోత్సవం



గంధం ఊరేగింపులో కిక్కిరిసిన భక్తులు



విద్యుత్ దీపాలంకరణలో దర్గా ముఖద్వారం

(5వ పేజీ తరువాయి)

వెళ్లి దర్గాకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అంతకుముందు దర్గా ఆవరణలోని సమావేశ హాల్‌లో ముస్లిం పెద్దలు గంధానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడ ఏర్పాటు చేసి ఖవాలీ పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా దర్గా ముజావర్లు ముఖ్యఅతిథులకు తలపాగా చుట్టి స్వాగతం పలికి, ఆశీర్వచనాలు చేసి గంధంతో పాటు ప్రసాదాలు అందజేశారు. వేలాది మంది భక్తులు తరలి వచ్చి దర్గాలో మొక్కులు తీర్చుకున్నారు. శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్ రావు, కొత్తూర్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే, వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ గత పాలకులు దర్గా అభివృద్ధిని విస్మరించారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. దర్గాకు వచ్చే భక్తుల కోసం బస్టాండ్, బైపాస్ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు ఇన్‌చార్జి తహసీల్దార్ ఆసిఫ్‌ఖాన్, సూపరింటెండెంట్ సత్తార్, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబార్‌ఖాన్, ఆయా పార్టీల నాయకులు ఎం. శివశంకర్‌గౌడ్, ఆగీర్ రవికుమార్ గుప్త, ఖాజు, గొంగళ్ల హరినాథ్ రెడ్డి, అగ్గనూరు విశ్వం, బస్వమప్ప, జంగ నర్సింహ్మా, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కుమారస్వామి, అంబటి ప్రభాకర్, ఎల్లారం శేఖర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, గంగ్రాతి బాల్‌రాజ్‌గౌడ్, మసూద్, ముబారక్‌అలీ, ఇబ్రహీం, కబీర్, అలీం, ఖాలేద్, రషీద్, గోపాల్‌నాయక్, సిరాజ్, రఫీక్, వాజిద్, ఖాజా, సందాని, నసీర్, జబ్బార్ పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తారు.

ఇన్ముల్‌నర్వ నుంచి గంధాన్ని తీసుకొచ్చిన గిరిజనులు, ముజావర్లు

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా గంధోత్సవ కార్యక్రమంలో ఇన్ముల్‌నర్వ తండా నుంచి కూడ గిరిజనులు, దర్గా ముజావర్లు గంధాన్ని జేపీ దర్గాకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. గిరిజనులు, ముజావర్లు గంధాన్ని తలపై పెట్టుకుని మేళతాళాలతో నృత్యాలు చేసుకుంటూ ఊరేగింపుగా తరలివచ్చి దర్గాకు సమర్పించారు.

ఎంపీటీసీ స్థానాల ఏర్పాటుకు కసరత్తు

చౌడాపూర్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): చౌడాపూర్ మండలంలో కొత్తగా ఎంపీటీసీల స్థానాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. చౌడాపూర్ మండలముగా ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తయింది. ఇటీవల ప్రభుత్వం మండలానికి ఎంపీడీవో కార్యాలయం మంజూరు చేసింది. త్వరలో కార్యాలయం ప్రారంభం కానుంది. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలో కొనసాగుతున్న గ్రామాలు సైతం చౌడాపూర్ మండల పరిధిలో విలీనం చేసేందుకు అధికారులు రికార్డులు సేకరిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుగా ఎంపీటీసీలు, జడ్పీటీలకు ఎన్నికలు జరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎంపీటీసీ స్థానాల ఏర్పాటు అనివార్యం అయ్యింది. ఇప్పటివరకు మండల పరిధిలో ఎంపీటీసీ స్థానాలు కులకచర్ల మండల పరిధిలో కొనసాగుతూ వచ్చాయి. ప్రస్తుతం చౌడాపూర్, మందిపాల్, అడవి వెంకటాపూర్, లింగంపల్లి ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. నవాబుపేట మండలంలోని కొత్తపల్లి, మరికల్, కన్మన్ కాల్వ, మల్కాపూర్ ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా మరో ఐదు స్థానాలను ఏర్పాటు చేయనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాన్ని తనకు అనుకూలమైన రిజర్వేషన్ చేయించుకోవాలని అధికార పార్టీ నేతల ప్రయత్నాలు మొదలయ్యాయి.

పార్టీని బలోపేతం చేయాలి

పరిగి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో గట్టి పోటీని ఇచ్చేందుకు బీజేపీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యనవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెన్నె ఈశ్వరప్పలు అన్నారు. కొత్తగా నియమితులైన పార్టీ పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి,పరిగి మండల అధ్యక్షుడు డి.ఆంజనేయులు, దోమ మండల అధ్యక్షుడు మల్లేశ్, కులకచర్ల మండల అధ్యక్షుడు వెంకటేశ్, చౌడాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహులు తదితరులను గురువారం పరిగిలోని ఎస్వీ గార్డెన్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, వేముల పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు నాణ్యమైన విద్యనందించాలి



ఎమ్మెల్యే శంకర్‌తో కలిసి జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

ప్రొఫెసర్ హరగోపాల్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు పేదలకు నాణ్యమైన విద్యనందిస్తే అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదుగుతారని తెలంగాణ పీపుల్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ సన్నాహక సమావేశానికి గురువారం వెళ్తూ షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. ఎమ్మెల్యే శంకర్ హరగోపాల్‌ను సన్మానించి పాదాభివందనం చేశారు. అనంతరం దాతల సహకారంతో నిర్మిస్తున్న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల తప్పిదాలతో ప్రభుత్వ విద్య నిర్వీర్యమై ప్రైవేట్ వైపు వెళ్తున్నారని చెప్పారు. తనతోపాటు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి మేధావులు మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారని గుర్తు చేశారు. పేద విద్యార్థులు చదువుతున్న జూనియర్ కళాశాలను అన్ని హంగులతో భవన సముదాయ నిర్మాణానికి ఎమ్మెల్యే పూనుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్, కాంగ్రెస్ నాయకులు అగ్గనూరి విశ్వం, బాల్‌రాజ్‌గౌడ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కొంకళ్ల చెన్నయ్య, అగ్గనూరి బస్వం, గడ్డం శ్రీనివాస్‌యాదవ్, అందె మోహన్, ఇబ్రహీం, సయ్యద్ ఖదీర్, ముబార్, మాదవులు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డి గొప్ప రాజనీతిజ్ఞుడు: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 16(ఆంధ్రజ్యోతి) నీతి, నిజాయితీగా ఉంటూ అత్యున్నత రాజకీయ ప్రమాణాలు పాటించిన గొప్ప రాజనీతిజ్ఞుడు జైపాల్ రెడ్డి అని, ఆయన నెలకొల్పిన ప్రమాణాలను నేటితరం నాయకులు పాటించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ సూదని జైపాల్ రెడ్డి 83వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్ హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి విశ్వం, నాయకులు అగ్గనూరి బస్వం, ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, కొమ్ము కృష్ణ, జంగారి రవి, గోవర్ధన్ గౌడ్, ఖదీర్, మాధవులు, జగదీశ్, వాసు, దిలీప్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ హౌసింగ్ డీఈ, ఏఈలుగా బాధ్యతలు స్వీకరణ

తాండూరు రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షించేందుకు అధికారులు గురువారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. హౌసింగ్ కార్పొరేషన్ డీఈగా ఎండీ. ఖలీముద్దీన్, ఏఈగా అబ్దుల్ రహ్మాన్‌లను ప్రభుత్వం నియమించింది. దీంతో వారు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని విశ్వప్రసాద్‌ను సంప్రదించగా, ఆయన వారికి కార్యాలయాన్ని కేటాయించారు. దీంతో తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు, తాండూరు పట్టణంతోపాటు ఆయా గ్రామాల పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అయితే నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల మోడల్ నిర్మాణానికి తాండూరు మండల పరిషత్ కార్యాలయం పక్కన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ స్థలంలో త్వరలోనే తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా మోడల్ హౌస్‌ను నిర్మించేందుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.రు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇళ్లు మంజూరు చేసిందన్నారు. అట్టి పనులను త్వరలోనే ప్రారంభించి పర్యవేక్షిస్తామని చెప్పారు.

సరదాగా కాసేపు..

కాలక్షేపం చేసిన మూడు పార్టీల ముఖ్య నేతలు



ఒకే చోట కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు

మేడ్చల్ టౌన్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): ఒకరిపై మరొకరు విమర్శల అస్త్రాలు సందించే మూడు పార్టీల ముఖ్య నేతలు ఒకచోట చేరారు. కాసేపు కబుర్లతో కలక్షేపం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, బీజేపీకి చెందిన మాల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్‌కు చెందిన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివదర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి నర్సింహారెడ్డి ఇంట్లో మధ్యాహ్నం ఏర్పాటు విందులో పాల్గొన్నారు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేశారు. చైర్‌పర్సన్ ఇంటికి రావటానికి ముందుగా నిరాకరించిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని చైర్‌పర్సన్ భర్త మర్రి నర్సింహారెడ్డి తన ఇంట్లోకి రావాలని ఆహ్వానించడంతో వచ్చి కూర్చున్నారు. అనంతరం అందరు కాసేపు నవ్వుతూ గడిపారు.


పూజల్లో శ్రీనివాస్‌గౌడ్, భక్తులు

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాబాద్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని శ్రీకృష్ణ మందిరం అలయ కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 45 రోజులుగా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం గోమాత వ్రతం చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు లేమామిడిలో మెగా రక్తదాన శిబిరం

కేశంపేట, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లేమామిడిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేడు (శుక్రవారం) మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్ తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆమనగల్లు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పడకల్‌కు చెందిన మహేశ్ ఇంటి నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ చేయూతనందించారు. ఆర్థిక సమస్యలతో ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అవసరమైన మెటీరియల్ సమకూర్చారు. గురువారం ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు మహేశ్‌కు అందజేశారు. జల్లెల్ల రమేశ్, ఇమ్రాన్, విజయ్‌కుమార్, జైహిందు, బీముడు, రవినాయక్, తదితరులున్నారు.

పేదల సంక్షేమానికి కృషి

- అర్హులందరికీ పక్కా ఇళ్లు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ప్రతీ పేదవాడికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం నందిగామ మండల పరిధిలోని అంతిరెడ్డిగూడలో గృహలక్ష్మి సర్వేను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతుందని, అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు. ఇళ్ల మంజూరుకు ఎవరికీ డబ్బులు ఇవ్వద్దని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నాయకులు జంగ నర్సింలు, కుమార్‌గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, కావి కృష్ణ, దేపల్లి శంకరయ్యగౌడ్, దేపల్లి మల్లేష్, తుమ్మల నర్సింలు, మెక్కొండ రామస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా, నందిగామ మండలం చేగూర్ మాజీ సర్పంచ్ మాణెమ్మ గురువారం మృతిచెందడంతో ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,


నందిగామ : అంతిరెడ్డిగూడలో నిర్వహించిన సర్వేలో ఎమ్మెల్యే శంకర్, అధికారులు

మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, అంజయ్య యాదవ్, జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, జడ్పీవైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ శివశంకర్‌గౌడ్ నాయకులు ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు.

ఆమనగల్లు : రాంనుంతలలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వ ఆదేశానుసారం సర్వే నిర్వహించారు. సాగులో లేని భూములను పరిశీలించి నివేదికలు రూపొందించారు. తహసీల్దార్ లలిత ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పరిధిలో సాగు చేయని భూములు, వెంచర్లను, చిన్న పరిశ్రమలు ఉన్నవాటిని పరిశీలించారు. రెవెన్యూ గ్రామం, సర్వే నెంబర్ మ్యాప్‌లు, గూగుల్ మ్యాప్‌లతో పోల్చి వ్యవసాయ యోగ్యంకాని భూములను గుర్తించారు. కాగా, ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని ఆమనగల్లు మున్సిపాలిటీలో ఇంటింటికీ వెళ్లి కమిషనర్ వసంత ఆధ్వర్యంలో వార్డు అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

కడ్తాల్ : చరికొండ, కడ్తాల్, మైసిగండిలో తహసీల్దార్ ముంతాజ్ పర్యటించారు. ఆయా గ్రామాల్లో సాగులో లేని భూములను పరిశీలించారు. రెండు టీంలుగా ఏర్పడి సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. ఏవో శ్రీలత, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తలకొండపల్లి : బదునాపూర్, రామకృష్ణాపురం, మెదక్‌పల్లి, లింగరావుపల్లి, గౌరిపల్లి గ్రామాల్లో తహసీల్దార్ నాగార్జున ఆధ్వర్యంలో రెండు టీంలుగా ఏర్పడి సాగులో లేని భూములను గుర్తించారు. ఆర్ఐలు మంజుల, శ్రవణ్, ఏవో రేణుక, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయాధికారులు సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించారు. మండలంలోని మేడిపల్లిలో 483.25 ఎకరాలు, నానక్‌నగర్‌లో 154.16 ఎకరాలు, తాటిపర్తిలో 382.23 ఎకరాలు, కుర్మిద్దలో 974.4 ఎకరాలలు బీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టింది. వీటితో పాటు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు సేకరణకు 144.7 ఎకరాల భూమి, మరో 1238.25 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత జాబితాలో పెట్టడంతో అవి సాగుకు యోగ్యంగా లేనివిగా పరిగణిస్తున్నామని అధికారులు చెప్పారు. ఈ భూములతో పాటు యాచారం, చౌదర్‌పల్లి గ్రామాల్లో గురువారం సాయంత్రం వరకు మరో 120 ఎకరాలను సాగుకు యోగ్యంగానివిగా గుర్తించారు. యాచారంలో కడీలు వేసి ప్లాట్లుగా ఉన్నవాటిని తహసీల్దార్ అయ్యప్ప, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, ఆర్ఐలు సాగుకు యోగ్యంగాలేనివిగా తేల్చారు.

ఎవరికి దక్కేనో?

(5వ పేజీ తరువాయి)

కైవసం చేసుకున్నారు. అయితే కొత్తగా వచ్చిన నేతలు అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లా అధ్యక్ష పదవిని ఎవరికి కట్టబెట్టాలనే విషయంపై పార్టీ అధిష్ఠానం అభిప్రాయాలను సేకరిస్తుంది.

రాష్ట్ర కమిటీలోకి బొక్క నర్సింహారెడ్డి?

బీజేపీ అధ్యక్షుడిగా బొక్క నర్సింహారెడ్డి విజయవంతంగా 9 ఏళ్ల జిల్లా బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మోదీ, అమిత్‌షా వంటి నాయకులు రంగారెడ్డి జిల్లాకు రావడం.. చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో బొక్క నర్సింహారెడ్డికి మంచి మార్కులే పడ్డాయి. బొక్క నర్సింహారెడ్డి ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2016 నుంచి ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జిల్లాలో పార్టీ పటిష్ఠతకు ఆయన ఎంతో కృషి చేశారు. ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల స్థానాన్ని గెలిపించుకున్నారు. స్థానిక సంస్థలో పార్టీ సత్తా చాటేలా పనిచేశారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన ఆయనకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కనున్నట్లు సమాచారం. రాష్ట్ర కమిటీలో ఆయన జనరల్ సెక్రటరీ పదవిని ఆశిస్తున్నారు. అధిష్ఠాన నిర్ణయం కోసం నిరీక్షిస్తున్నారు.

క్రైం కార్నర్

ఇడ్లీలో రబ్బరు వచ్చిందని.. రూ.20వేలు డిమాండ్

- ఆపై రిపోర్టర్‌నంటూ బెదిరింపు.. పోలీసులకు బాధితుడి ఫిర్యాదు

షాద్‌నగర్ రూరల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పార్శిల్ తీసుకెళ్లిన ఇడ్లీలో రబ్బరు ఉందని ఓ వ్యక్తి హోటల్ యాజమానిని రూ.20 వేలు డిమాండ్ చేసిన ఘటన గురువారం షాద్‌నగర్‌లో చోటు చేసుకుంది. పట్టణంలోని పరిగి రోడ్డులో ఉన్న ఓ హోటల్‌లో ఒక వ్యక్తి ఇడ్లీ పార్శిల్ తీసుకెళ్లాడు. ఇంటికి వెళ్లిన తర్వాత ఇడ్లీపై రబ్బరు ఉందని రూ.20 వేలు ఇవ్వాలని హోటల్ యజమానిని బెదిరించాడు. అలాగే తాను విలేకరినని, గతంలో కొన్ని హోటళ్లను మూయించానని చెప్పాడు. దాంతో హోటల్ యజమాని పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈవిషయమై ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా అదుపులోకి తీసుకున్నది నిజమేనని తెలిపారు. కాగా, పేరు మాత్రం ఆయన వెల్లడించలేదు.

దొంగ అరెస్టు.. రిమాండ్

షాద్‌నగర్ రూరల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): దేవాలయాలు, తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న దొంగను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కొనిరెడ్డి వంశీ(23) డ్రైవర్. ఈ నెల 14న షాద్‌నగర్ పట్టణంలోని రైతు కాలనీలో ఉన్న కోటమైసమ్మ దేవాలయం పూజారి విఠల్‌రావు సాయంత్రం 6గంటలకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అదేరోజు వంశీ తాళం విరగ్గొట్టి హుండీ ఎత్తుకెళ్లాడు. మరుసటిరోజు పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాగా, నిందితుడు వంశీపై పలు పోలీస్ స్టేషన్లలో వివిధ రకాల 24 కేసులు ఉన్నాయని తెలిపారు. ఈమేరకు అతడి నుంచి మోటార్ సైకిల్ రికవరీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఎస్సైలుగా పదోన్నతి పొందిన నిరంజన్, ప్రసాద్‌జీలకు అభినందన

కడ్తాల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): కడ్తాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సైలు ఎన్.నిరంజన్, ప్రసాద్‌జీలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కడ్తాల పోలీసుస్టేషన్‌లో గురువారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వీస్‌లో, విధి నిర్వహణలో ఎలాంటి రీమార్క్ లేకుండా పదోన్నతి పొందిన నిరంజన్, ప్రసాద్‌జీలను సీఐ శివప్రసాద్ అభినందించి వారికి ఎస్సై బ్యాడ్జీలను అందజేశారు. పదోన్నతి పొందిన నిరంజన్, ప్రసాద్‌జీలను పలువురు సత్కరించి అభినందించారు. ఎస్సై వరప్రసాద్, సిబ్బంది ఉన్నారు.


నిరంజన్, ప్రసాద్‌జీలకు బ్యాడ్జీలు అందించిన సీఐ శివప్రసాద్

బీజేపీ మండలాధ్యక్షుడిగా అనంతరెడ్డి


మాజీ ఎమ్మెల్యే రత్నంను కలిసిన బీజేపీ నాయకులు

చేవెళ్ల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): బీజేపీ చేవెళ్ల మండల నూతన అధ్యక్షుడిగా అనంతరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా దేవుని శర్వలింగం ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డిలను వారు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. తమపై నమ్మకంతో పదవులు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

యాచారం, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్‌లో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు భట్టు శ్రీనివాస్ గురువారం రూ.లక్షా 39వేల విరాళం అందించారు. కాగా, మాల్‌లో అంబేడ్కర్ విగ్రహం లేకపోవడంతో తనవంతు సాయం చేయాలని శ్రీనివాస్‌ను యువకులు కోరారు. ఈమేరకు ఆయన వారికి విరాళం అందజేసినట్లు తెలిపారు. నాయకులు, తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కడ్తాల్, జనవరి 16(ఆంధ్రజ్యోతి): పదవులు ఉన్నా.. లేకపోయినా ప్రజా సంక్షేమమే ధ్యేయమని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. కడ్తాల గ్రామంలో కొంతకాలంగా నివాసముంటూ రాములు అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం మృత దేహాన్ని ఆయన రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన పుల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారిలో నాయకులు లాయక్‌అలీ, నర్సింహ, బాలయ్య, యాదయ్య, జంగయ్య, బుచ్చయ్య, సత్యనారాయణ, నర్సింహ, భిక్షపతి, తదితరులున్నారు. అలాగే రాములు మృతదేహాన్ని డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్‌లు సందర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ తరపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్యగౌడ్, జవహర్‌లాల్ నాయక్, రాంచందర్ నాయక్, బీచ్యానాయక్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం


కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

శంషాబాద్/శంషాబాద్ రూరల్, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఇంద్రారెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. కాగా, ఇంద్రారెడ్డినగర్ బస్తీలో రూ.70లక్షల టీయూఎఫ్ఐడీసీ నిధులతో కొత్తగా కమ్యూనిటీ హాల్ నిర్మించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ఏర్పడ్డాక ఇప్పటి వరకు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్‌యాదవ్, మాజీ సర్పంచ్ గణేశ్‌గుప్తా, కౌన్సిలర్లు మేకల వెంకటేష్, వై.కుమార్ స్థానిక నాయకులు దూడల వెంకటేష్‌గౌడ్, ప్రసాద్, వెంకటేష్‌యాదవ్ మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనేగౌని శ్రీకాంత్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను మైలార్‌దేవ్‌పల్లిలో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ పెద్ద గోల్కొండ గ్రామానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూర్‌కు కృషి చేస్తానని తెలిపారు. అనేగౌని శ్రీధర్‌గౌడ్, భిక్షపతి, శ్రీనివాస్, అరుణ్‌గౌడ్, నజీర్‌ఖాన్, రాజేందర్, ఆరిఫ్ తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు లక్ష డప్పులతో కదం తొక్కాలి

మంచాల, జనవరి 16(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం సాగే అంతిమ లక్ష్యసాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు లక్ష డప్పులతో కదంతొక్కాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు కంబాల పల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మంచాల మండల పరిధి లోయపల్లిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ కె.శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్‌లు నారియాదయ్య, మిద్దె శ్రీనివాస్‌గౌడ్‌లు ఎస్సీ వర్గీకరణకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ జరిగితేనే 59 ఉపకులాలకు సమన్యాయం జరుగుతుందని చెప్పారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పు ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే సభకు కదంతొక్కుతూ, పదం పాడుతూ.. డప్పుల దరువులతో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ గౌరవాధ్యక్షుడు బోసుపల్లి ప్రతాప్, బండి రాజు, కిషన్, రాజేష్‌కుమార్, యాదయ్య, చిట్టి మారయ్య, జానయ్య, మహేందర్, బోడకృష్ణ, స్టాలిన్, పల్నాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


లోయపల్లిలో నిర్వహించిన సమావేశంలో నాయకులు

క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి : ఎమ్మెల్సీ

కేశంపేట, జనవరి 16(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో గెలుపోటములు సహజమని, యువత క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. తొమ్మిదిరేకులలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఫైనల్‌కు చేరిన ఏమిగోస్, లగాన్ టీంలకు గురువారం ఫైనల్స్ నిర్వహించారు. ఎమ్మెల్సీ విన్నర్ టీం ఏమిగోస్, రన్నర్ టీం లగాన్‌కు బహుమతులు ప్రదానం చేశారు. కేశంపేట మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, గ్రామ మాజీ సర్పంచ్ సావిత్రి బాల్‌రాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు తదితరులున్నారు. అల్వాలలో ఏఎస్ఎల్ సీజన్-7 క్రికెట్ పోటీలను ఈ నెల 14 నుంచి 16 వరకు నిర్వహించారు. ఫైనల్‌కు చేరిన ఫాల్కన్, డిస్ట్రాయ్ టీంలకు ఫైనల్ పోటీ నిర్వహించారు. ఫాల్కన్ టీమ్ విజేతగా నిలవగా నిర్వాహకులు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.5వేలు నగదు బహుమతి, షీల్డ్ అందించారు.

కందుకూరు : క్రీడల్లో రాణించే వారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని గత వారం రోజులుగా కందుకూరు గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం అట్టహాసంగా ముగిశాయి. మొదటి బహుమతిని జంగారెడ్డి రూ.25వేల నగదుతో పాటు షీల్డును అందజేశారు. ద్వితీయ బహుమతిని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు రూ.15వేల నగదుతో పాటు షీల్డును అందజేశారు. మాజీ ఎంపీటీసీ పాండు, నాయకులు ప్రశాంత్‌కుమార్, పాముల కృష్ణ, గాదె కుమార్, జగదీష్, తదితరులున్నారు.

మంచాల : వివిధ గ్రామాల్లో నిర్వహించిన క్రీడోత్సవాలు ముగిసాయి. ఆరుట్లలో డీవైఎఫ్ఐ అధ్వర్యంలో, మంచాలలో సూపర్‌స్టార్ యూత్ అధ్వర్యంలో, జాపాలలో సీహెచ్.సంజీవ స్మారక క్రీడోత్సవాలను నిర్వహించారు. మంచాలలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. జాపాలలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి పాల్గొన్నారు. బుగ్గతండా ప్రీమియర్ లీగ్ పోటీల విజేతలకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, గుడ్డిమల్ల చంద్రయ్యలు బహుమతులు అందజేశారు.


కేశంపేట : ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

షాబాద్ : క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం యూత్ ప్రెసిడెంట్ దండు రాహుల్‌గుప్తా, మాజీ సర్పంచ్ బుయ్యని సంధ్యారాణిమల్లిఖార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొబ్బిలి నరేందర్‌రెడ్డిలు అన్నారు. లక్ష్మారావుగూడలో కబడ్డీ, కుర్వగూడ, షాబాద్‌లో క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులందజేశారు. శ్రీకాంత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కుమార్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. తుమ్మలపల్లిలో నిర్వహించిన టీపీఎల్ సీజన్-2 క్రికెట్ పోటీల్లో భాగంగా ఫైనల్స్ నిర్వహించారు. ఆర్సీబీ, ఎల్.ఎస్.జీ టీంలు పోటీపడగా ఆర్సీబీ విన్నర్‌గా నిలిచింది. జిల్లేడ్ చౌదర్‌గూడ మాజీ జడ్పీటీసీ బండారు స్వరూప రాములు విన్నర్ జట్టుకు రూ.15వేలు నగదు, ట్రోఫీ, రన్నర్ జట్టుకు మాజీ ఎంపీటీసీ రజిత వెంకటయ్య రూ.7,500 నగదు, ట్రోఫీ అందించారు. ట్రోఫీల దాత, మాజీ ఉప సర్పంచ్ హైమద్, పటేల్ ఫౌండేషన్ ద్వారా సలీం టీషర్టులు అందించారు. ప్రేమ్‌కుమార్, రావచంద్రయ్య, బుచ్చయ్య, బ్రహ్మయ్య, హైమద్, షరీఫ్, అంజయ్య, వెంకటయ్య, బాలయ్య, తదితరులున్నారు.

ఆమనగల్లు : క్రీడలు శారీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదపడుతాయని బీసీ కులాల ఐక్యవేదిక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిళ్ల జగన్, ఆమనగల్లు ఎస్సై బి.వెంకటేశ్‌లు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో నాగిళ్ల శంకర్ స్మారకార్థం నాలుగు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. జగన్, వెంకటేశ్‌లు షీల్డ్, బహుమతులు అందించారు.

తలకొండపల్లి : లింగరావుపల్లిలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జగన్ బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, సీఐటీయు నాయకుడు పెంటయ్య, తదితరులున్నారు. తలకొండపల్లి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ వెల్జాలలో ఐదు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం రాత్రి ముగియడంతో బహుమతులందజేశారు. మొదటి బహుమతి దివంగత హచ్ఎం జంగయ్య యాదవ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ యాదవ్ రూ.15 వేల నగదు, షీల్డ్, రెండో బహుమతి మాజీ ఉపసర్పంచ్ అజీజ్ రూ.10వేలు అందజేశారు. ముజుబుర్ రహెమాన్, వెంకట్ రెడ్డి, తదితరులున్నారు.


చౌదర్‌గూడ : ట్రోఫీ అందిస్తున్న నాయకులు

సంక్షిప్తంగా..

కేశంపేట : మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో గురువారం ట్రాక్టర్ రివర్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ఉడ్తావత్ లచ్చిరాం ప్రథమ బహుమతి సాధించారు. ఆయనకు బీస కరుణాకర్‌రెడ్డి రూ.5వేల నగదు బహుమతి అందించారు. అలాగే ద్వితీయ బహుమతి సాధించిన ఉడ్తావత్ రవికి చిట్టిరెడ్డి రామ్ రెడ్డి రూ.3వేలు, తృతీయ బహుమతి సాధించిన కేతావత్ వెంకటేష్‌కు చిట్టిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.1,500 అందించారు. ఈ సందర్భంగా డ్రైవర్లను వారు అభినందించారు. మాజీ సర్పంచ్ భీమయ్య, చిట్టిరెడ్డి నరసింహా రెడ్డి, లాలమోని రాఘవేందర్, బీస బుచ్చి రెడ్డి, నిరంజన్, ఖాజా, పోగుల నర్సింలు, శేఖర్, మహాలింగం, కృష్ణ, శివయ్య, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట : మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె మధుసూదన్ టీఎస్ జెన్‌కోలో ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె బ్రదర్స్ పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలీశ్వర్‌లు ఘనంగా సన్మానించారు. మధుసూదన్‌తో పాటు ఆయన తల్లితండ్రులు అంజయ్య-సువర్ణ దంపతులను అభినందించి శాలువతో సత్కరించారు. అలాగే కేశంపేట మాజీ జడ్పీటీసీ పల్లె నర్సింగ్ రావు ఉద్యోగం సాధించిన మధుసూదన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయా కార్యాక్రమాలలో ప్రేమ్‌కుమార్ గౌడ్, దశరథ, కొల్హూరు శేఖర్, శ్రీశైలం యాదవ్, అరవింద్, సరేష్, ఆసిఫ్, పామ్ శేఖర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజు, వెంకయ్య, బుర్రి మల్లేష్ గౌడ్, వెంకటేష్, జంగయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గురువారం కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, శంకర్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రసాద్‌ను కలిసి సత్కరించారు. రాజుగౌడ్, భరత్, శ్రీను, తదితరులు ఉన్నారు.

కడ్తాల్ : సాంకేతిక సమస్యలతో రుణమాఫీ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ డబ్బులు విడుదల కావడంతో కడ్తాల మండల కేంద్రంలో గురువారం సంబురాలు జరుపుకున్నారు. స్థానిక కెనరా బ్యాంక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంక్ సిబ్బందికి, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. హోల్డ్‌లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ కావడం జరిగిందని అధికారులు చెప్పారు. రుణమాఫీ డబ్బు బ్యాంక్ ఖాతాలో జమకావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఎగిరిశెట్టి దశరథం, జంగయ్య, గణేశ్, కడ్తాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవి, నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, బానుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.


బాలాజీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మండలం ఏర్పాటుకు వినతి

తలకొండపల్లి, జనవరి 16(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గట్టిప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ద్వారా కృషి చేయాలని గ్రామ జేఏసీ నాయకులు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీ సింగ్‌ను కోరారు. ఈ మేరకు గురువారం బాలాజీ సింగ్‌ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. 9 గ్రామ పంచాయతీలను కలిపి గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ద్వారా సహకరించాలని కోరారు. గట్టిప్పలపల్లి మండల కేంద్రం ఏర్పాటుకు అన్నివిధాలా అనుకూలంగా ఉందని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతానని బాలాజీ సింగ్ హామీ ఇచ్చారు. జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు అంజనేయులు గౌడ్, నాయకులు నాగేశ్ యాదవ్, శేఖర్, తదితరులున్నారు.

జైపాల్‌రెడ్డికి ఘన నివాళి

ఆమనగల్లు, జనవరి 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి వేడుకలు గురువారం ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యు నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మండ్లీ రాములు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు వస్పుల శ్రీశైలం, కండె పాండు రంగయ్య, ఎం.ఏ ఖలీల్, అనితవిజయ్, మానయ్య, కృష్ణనాయక్, ధనుంజయ్య, వస్పుల శ్రీకాంత్, ఖాదర్, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాలె మల్లయ్య, మైసయ్య, పర్వతాలు, రాగ్యశేకర్ రెడ్డి, విజయ్‌రాథోడ్, శేఖర్‌గౌడ్, ఫరీద్, సురేశ్, జలాల్, మల్లేశ్‌నాయక్, కరీం, రహీం, అలీం,నాజర్, తదితరులున్నారు.


ఆమనగల్లు : జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, జగన్

కడ్తాల్ : మండల కేంద్రంలో జైపాల్‌రెడ్డి జయంతిని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బీచ్యానాయక్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్నకిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ వద్ద అట్టహాసంగా నిర్వహించారు. జైపాల్ రెడ్డి విగ్రహం, చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గూడూరు శ్రీనివాస్ రెడ్డి, యాట నర్సింహ, బీక్యనాయక్, శ్రీనివాస్ గౌడ్, హన్మనాయక్, శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, చేగూరి వెంకటేశ్, లక్ష్మయ్య, బాల్‌రాజ్, తదితరులున్నారు.


కడ్తాల : జయంతి వేడుకల్లో శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బీక్యనాయక్, బీచ్యానాయక్

తలకొండపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డి జయంతిని నిర్వహించారు. మోహన్‌రెడ్డి, మిట్టపల్లి అంజయ్య, అజీం, మహేశ్, అజీజ్, రవీందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల : మండల కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జైపాల్ విగ్రహానికి నివాళులర్పించారు. సూదిని కొండల్‌రెడ్డి, బొజ్జ సాయి రెడ్డి, హన్మంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిస్థల్‌ను సందర్శించిన ప్రముఖులు

హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తిస్థల్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి సతీమణి సూదిని లక్ష్మమ్మ, సోదరులు పద్మారెడ్డి, మనోహర్‌రెడ్డి, కుమార్‌లు అరవింద్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కూతురు అరుణ, సీఎం రేవంత్ రెడ్డి సతీమణి గీతారెడ్డిలు సందర్శించి జైపాల్‌రెడ్డికి నివాళులర్పించారు. ఎండపల్లి నారాయణ, విజితారెడ్డి, కసిరెడ్డి పురుషోత్తం రెడ్డి, తదితరులున్నారు.